జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 10-3-2025 www.prajajyothinews.com పేజీలు : 10



# చెరువు మట్టి... ఇటుక బట్టీలకు..

**- గుట్టు చప్పుడు కాకుండా తవ్వకాలు - అనుమతులు లేకుండా తరలింపు**

**చౌటుప్పల్, మార్చి 9 (ప్రజాజ్యోతి) :** పంట పొలాలను సారవంతం చేసేందుకు ఉపయోగించే చెరువు మట్టి నేడు దళారులకు కాసుల పంటగా మారింది. అక్రమంగా రాత్రి వేళలో చెరువు మట్టిని ఇష్టానుసారం తవ్వకాలు చేపడుతూ ఇటుక బట్టీలకు తరులిస్తూన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న పట్టించుకునే నాధులే కరువయ్యారు. చౌటుప్పల్ మండలం గ్రామాల్లోని చెరువుల నుంచి మట్టిని యథేచ్చగా బట్టీలకు తరలిస్తున్నారు.

**అనుమతులు లేకుండానే తరలింపు :**

ఇటుక బట్టీలకు చెరువు మట్టి తరలిస్తే నీటి పారుదల శాఖ నుంచి అనుమతి తీసుకోవాలి. క్యూబిక్ మీటరుకు సీనరేజ్ చార్జి చెల్లించాల్సి ఉంటుంది. చెరువుల్లో తవ్వకాలకు యంత్రాలు ఉపయోగించవద్దు. పొలాలకు మట్టి తీసుకెళ్లాలంటే కూలీలను నియమించుకోవాల్సిందే. ఈ నిబంధనలను అక్రమార్కులు పట్టించుకోకుండా ఇష్టారీతిగా తవ్వేస్తుండడంతో భారీ గుంతలు ఏర్పడుతున్నాయి. చౌటుప్పల్ మండలంలోని కైతపురం గ్రామంలోని చెరువు నుంచి కొందరు ఎలాంటి అనుమతి లేకుండా టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు. ఇటుక బట్టీ యజమానులు రైతుల పొలాలకు మట్టిని తరలిస్తున్నామని చెప్పి బట్టీలకు తరలిస్తున్నారు. రాత్రి వేళల్లో గుట్టు చప్పుడు కాకుండా టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారు. ఈ దందా బహిరంగంగా జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**గుట్టు చప్పుడు కాకుండా తవ్వకాలు**

అన్నదాతలకు సాగు నీరు అందించే చెరువులను అక్రమార్కులు చేరపడుతున్నారు. గుట్టుచప్పుడు కాకుండా ఇష్టానుసారం తవ్వకాలు చేపడుతూ ఇటుక బట్టీలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. జెసిబి సహాయంతో మట్టిని తవ్వి ఇటుక బట్టీలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న సంబంధిత అధికారులు పట్టినట్లుగానే వ్యవహరిస్తున్నారు. చెరువుల్లో ఎక్కడపడితే అక్కడ తోవడంతో భారీగా గుంతలు ఏర్పడుతున్నాయి.



# గిరిజన నేతను వరించిన ఎమ్మెల్సీ పదవి



**- ఎమ్మెల్సీగా డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ పేరు ఖరారు**

**- చక్రం తిప్పిన కుందూరు జానారెడ్డి - ఆమోద ముద్ర వేసిన కాంగ్రెస్ అధిష్టానం**

**మిర్యాలగూడ, మార్చి 08,( ప్రజాజ్యోతి ):** గిరిజన నేతగా... కాంగ్రెస్ కురువృద్ధులు కుందూరు జానారెడ్డి ప్రధాన అనుచరుడిగా.... పేరుగాంచిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ నుఎమ్మెల్సీ పదవి వరించింది. ఆయన పేరును ఖరారు చేస్తూ ఆదివారం కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ లు ఆమోదముద్ర వేశారు. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, విజయశాంతి లతోపాటు కేతావత్ శంకర్ నాయక్ చోటు దక్కింది. దామరచర్ల మండలం కేజేఆర్ కాలనీ పరిధిలోని కేతావత్ తండాకు చెందిన శంకర్ నాయక్ కుటుంబానికి మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా జానారెడ్డి అనుచరులుగా మంచి పేరు ఉంది. శంకర్ నాయక్ విద్యార్థి దశ నుండి ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తగా పనిచేయగా,ఆయన తండ్రి వీర్యా నాయక్ ఉమ్మడి దిలావర్పూర్ సర్పంచ్ గా పనిచేశారు. శంకర్ నాయక్ 1998 నుండి 2001 వరకు ఉమ్మడి దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పని చేశారు. 2001లో జనరల్ రిజర్వేషన్ లో దామరచర్ల జడ్పీటీసీగా గెలుపొంది తన సత్తా చాటారు.ఆపై తిరిగి 2006 లోకూడా జనరల్ సీట్లో గెలిచి ఎంపీపీగా 2011 వరకు పనిచేశారు. 2011 నుండి 14 వరకు దామరచర్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశారు. 2014లో తిరిగి ఉమ్మడి దామరచర్ల ఎంపీపీగా విజయ బావుటా ఎగరవే శారు. 2019 వరకు పనిచే శారు. ఈ సమయంలోనే మిర్యాలగూడ టౌన్ ప్రెసిడెంట్ గా కూడా ఎన్నికయ్యారు. ఆతర్వాత 2019 నుండి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసా గుతూ వస్తున్నారు. ఈ సమయంలోనే 2014 నుండి 19 వరకు జిల్లా ప్లానింగ్ కమిటీ సభ్యుడిగా కూడా పనిచేశారు. ఉమ్మడి దామరచర్ల మండలంలో గిరిజన జనాభా ఎక్కువ శాతం ఉండగా వారిలో శంకర్ నాయక్ కు మంచి పట్టు ఉంది. ఎప్పుడూ చురుకుగా ఉండే శంకర్ నాయక్ అందరితో కలగొలుపుగా ఉంటూ వారి ఆధరాభిమానాలను పొందారు. జానారెడ్డి ప్రధానానిచరుడుగా, శిష్యుడిగా శంకర్ నాయక్ కు మంచి గుర్తింపు ఉంది. పార్టీ పదవిలో లేనప్పుడు కూడా పార్టీ కోసం శంకర్ నాయక్ కష్టపడి పనిచేసి కార్యకర్తలకు అండగా నిలబడ్డారు. గత ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటుఆశించినప్ప టికీ రాజకీయపరిణామాల నేపథ్యంలో ఆ సీటు లభించకపోయినప్పటికీ, శంకర్ నాయక్ కష్టాన్ని గుర్తించిన అధిష్టానం ఎమ్మెల్సీ సీటు కేటాయిం చడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సహాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డి స్వయంగా శంకర్ నాయక్ కు సీటు ఇప్పించేందుకు చక్రం తిప్పడంతో రెండు రోజులుగా జిల్లాలో తీవ్ర ఉత్కంఠ నెలకొన్న నేపథ్యంలో ఎట్టకేలకు శంకర్ నాయక్ పేరు ఖరారు కావడంతో కాంగ్రెస్ శ్రేణులు ఆనందోత్సాలతో బాణాసంచా కాలుస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఇక శంకర్ నాయక్ ఎమ్మెల్సీగా గెలుపు లాంఛనంగా మారింది.

# ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించిన మునుగోడు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి

## కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

## అధిక కంటి సమస్య ఉన్న వారిని ఆపరేషన్ కు తరలింపు






**నాంపల్లి,మార్చి,09,(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి మరియు ఫీనిక్స్ సౌజన్యంతో మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే వైద్య శిబిరాన్ని పరిశీలించారు. కంటి పరీక్షలు చేయించుకుంటున్న వారి దగ్గరికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లతో వారి కళ్ళ పరిస్థితి గురించి డాక్టర్లను సంప్రదించి, అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఏర్పాటు చేసిన భోజనం సదుపాయాలను పరిశీలించారు. శిబిరానికి అనుకున్న దాని కంటే ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం అధిక కంటి సమస్య ఉన్నవారిని ఆపరేషన్ కు హైదరాబాద్కు పంపించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో విడతలవారీగా ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.వేసవి కాలంలో మంచినీటి సమస్యకి పలువురు వివరణ కోరగా...వేసవికాలం దృష్ట్యా వివిధ గ్రామాల్లో మంచి నీటి ఎద్దడి లేకుండా సోమవారం హైదరాబాదులో మిషన్ భగీరథ ఇంజనీర్లతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. అవసరమైతే ట్యాంకర్లతో నీళ్లు తెప్పించైనా సమస్య పరిష్కరిస్తామన్నారు.

ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఏవి రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు ఎరెడ్ల రఘుపతి రెడ్డి, గజ్జెల శివారెడ్డి, శీలం జగన్మోహన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, మాజీ వైస్ ఎంపీపీ పానగంటి రజినీ వెంకన్న గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, వివిధ గ్రామ శాఖల అధ్యక్ష, కార్యదర్శులు, ఉప సర్పంచ్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రవన్న అస్తమించని సూర్యుడు

## అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ గ్రామ శాఖ కార్యదర్శి ధరావత రవి




**మునగాల మార్చి 9 (ప్రజా జ్యోతి):** సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ పార్టీకి సుదీర్ఘ కాలం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా, కేంద్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ అలియాస్ రవన్న 9వ వర్ధంతి సందర్భంగా మునగాల మండలం పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో కామ్రేడ్ రవన్నకు జోహార్లు అర్పించి అనంతరం ఈనెల 11న ఖమ్మంలో జరిగే మహాసభ పోస్టర్ ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అరుణోదయ జిల్లా అధ్యక్షులు ఉదయగిరి, సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ గ్రామ శాఖ కార్యదర్శి ధరావత రవిలు మాట్లాడుతూ కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ చిన్న వయసులోనే తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో కమ్యూనిస్ట్ పార్టీ పోరాటాలకు ఆకర్షితుడై తాను చనిపోయే వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశారని అన్నారు. సమాజంలో దోపిడీ, పీడన, అణిచివేతలకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాల వైపు మళ్లించాడని కొనియాడారు. గోదావరిలోయ పరివాహక ప్రాంతంలో ఆదివాసీలకు, గిజనులకు, దళిత బహుజనలకు రవన్నగా మరి వారికి ఆత్మస్థైర్యం నేర్పాదని అన్నారు. పీడిత ప్రజల విముక్తి కోసం, దున్నేవానికే భూమి నినాదంతో ఊపందుకున్న నక్సలైట్ ఉద్యమానికి వెన్నెముకలా పని చేశాడని అన్నారు. వేలాది ఎకరాల పోడు భూములను పేదలకు పంచిపెట్టారని, నిలవ నీడ లేని నిరుపేదలకు పోడు కొట్టించి గ్రామాలను నిర్మించాడని అన్నారు. తనను తాను విప్లవీకరించుకుంటూనే ఎంతోమంది విప్లవకారులను స్ఫూర్తిగా నిలిచాడని అన్నారు. రాజకీయంగా, సిద్ధాంతపరంగా ఎన్ని అభిప్రాయాలు ఉన్నా పార్టీ ఐక్యత కోసం అహర్నిశలు కృషి చేశాడని అన్నారు. నేడు కేంద్రంలో మూడవ సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం దేశాన్ని కార్పొరేట్ కాశాయికరణ చేస్తుందని అన్నారు. దేశభక్తి ముసుగులో దేశ సంపదను కార్పొరేట్, బహుళజాతి సంస్థలకు, బడా కార్పొరేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తుందని, ప్రజా హక్కులను కూనీ చేస్తూ కార్పొరేట్ అనుకూల చట్టాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నయవంచనకు గురిచేసిందని దుయ్యబట్టారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) అందించిన స్ఫూర్తితో బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ సీనియర్ నాయకులు యల్లావుల సైదులు, గ్రామ శాఖ నాయకులు వీరబోయిన బాలయ్య, బూరగోముల కోటయ్య, పొన్నం బ్రహ్మం, గడ్డం రామంజి, వటేపు కోటయ్య, బూరగోమ్ముల వెంకన్న, పొన్నం కిట్టయ్య, వీరబోయిన సంపూర్ణ, రమాదేవి, శ్రావణ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుల కుటుంబాలకు30వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత

**తుంగతుర్తి, మార్చి 9, (ప్రజా జ్యోతి)** తమతోపాటు చదువుతూ అనారోగ్యానికి గురై మరణించిన తోటి మిత్రుల కుటుంబాలకు శ్రీ విద్యా భారతి పాఠశాల 10వ తరగతి పూర్వ విద్యార్థులు 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ మేరకు తుంగతుర్తి మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఉన్నత పాఠశాల 2002-2003 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వవిద్యార్థులు తమతో చదువుతూ అనారోగ్యానికే గురై మరణించిన తూర్పుగూడెం గ్రామానికి చెందిన మదనాచారి,ఎల్లేష్, బండ రామారం గ్రామానికి చెందిన సంధ్య తో పాటు తమకు విద్యార్థులు నేర్పిన గురువు చిత్తలూరి మల్లికార్జున్ కుటుంబ సభ్యులకు మండల కేంద్రానికి చెందిన అనారోగ్యాన్ని గురైన బీరపూల రవి కి రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ కృష్ణయ్య, డైరెక్టర్లు ఎండి నజీర్,కోట వెంకట గోపాల్ తో పాటు పూర్వ విద్యార్థులు కటకం సురేష్,పొడిల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న రైతుల పాల బిల్లులు వెంటనే చెల్లించాలి

**చిట్యాల మార్చి 09(ప్రజా జ్యోతి)**



మదర్ డైరీ కి పాలు పోసిన రైతులకు రెండు నెలలకు పైగా ఉన్న పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య డిమాండ్ చేశారు ఆదివారం నాడు చిట్యాల మండలం ఎలికట్ట గ్రామంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ టయానికి అనుబంధంగా పాడి పరిశ్రమ రైతులకు కొద్దిపాటి ఉపశమనాన్ని కలిగిస్తుంది నమ్మి ప్రభుత్వ సంస్థలైన మదర్ డైరీ కి పాలు పోస్తే నెలలు నెలలుగా బిల్లులు పెండింగ్ పెట్టడం సరైన విధానం కాదు అని అన్నారు. ప్రభుత్వము అధికారులు చిత్తశుద్ధి లేకపోవడం వల్ల ఈ ప్రాంతంలో సాగు నీరును ముందస్తుగా చెరువులు నింపి భూగర్భ జలాలు పెంచే విషయంలో నిర్లక్ష్యంగా వల్ల రైతులు వేసిన పంట పొలాలు ఎండిపోయి ఆర్థికంగా నష్టపోయారని అన్నారు .ప్రజా ప్రతినిధుల గొప్పల కోసం చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్టుగా పంటలు ఎండిపోయిన తర్వాత నీటిని విడుదల చేయడం వల్ల నీరు వృధా అవుతున్నది తప్ప ఎండిన పొలాలకు ఉపయోగపడేది లేదన్నారు ఇప్పటికైనా నీటిని వృధా చేయకుండా గొలుసు కట్టు పద్ధతుల్లో చెరువులను నింపి భూగర్భ జలాలు పెరిగే విధంగా చేసి రాబోయే వేసవి కరువు నుండి ప్రజలను కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ఉయ్యాల సత్తయ్య పెర్క శంకరయ్య ముత్తయ్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి వారి జాతర నేటి నుంచి 17 వరకు బ్రహ్మోత్సవాలు

**చందూరు మార్చి 9 (ప్రజా జ్యోతి)**



చందూరు మండలంలోని తుమ్మల పల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి మహిమగల స్వామి , నేటి నుండి 17 వరకు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ కార్యనిర్వాహణ అధికారి నాగిరెడ్డి, చైర్మన్ రమ్య రామలింగారెడ్డి పరిశీలకురాలు బి. సుమతి తెలిపారు. 12 రాత్రి తెల్లవారుజామున కళ్యాణ మహోత్సవం, 16 ఉదయం రథోత్సవం, 17 ఉదయం అగ్ని గుండాలు,చందూరు మండలంలో నీ అన్ని గ్రామాల నుండి నల్లగొండ జిల్లాలోని పలు గ్రామాల నుండి పక్క రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో ఉత్సవాల్లో పాల్గొని మొకులను చెల్లించుకుంటారు. ప్రత్యేక పూజలు తో పాటు ఈ పుట్టు గుండంలో స్థానాలు ఆచరించడానికి భక్తులు ఆసక్తి కనబరిచి పెద్ద సంఖ్యలో పలు గ్రామాల నుండి వచ్చి శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర సంబరాల్లో పాల్గొంటారు.

# సర్వీస్ రోడ్డు తొందరగా పూర్తి చేయాలి:లితుమ్మల వీరారెడ్డి సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి



**నార్కట్ పల్లి, మార్చి 9(ప్రజా జ్యోతి):** సిపిఐఎం పార్టీ చేపట్టిన స్థానిక సమస్యలపై ప్రజా పోరు కార్యక్రమంలో భాగంగా ఈరోజు నార్కట్ పల్లి మండలం ఎల్లారెడ్డిగూడెం గ్రామంలో సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ సర్వీస్ రోడ్డు పనులు నత్త నడకన కొనసాగుతున్నవి ప్రజలు నాన ఇబ్బందులకు గురవుతున్నారు కాంట్రాక్టు రోడ్డు 15 ఫీట్లు వెడల్పు వేయవలసి ఉన్నది కానీ దాన్ని 12 ఫీట్లకే కుదించారు డ్రైనేజీ మిషన్ భగీరథ వాటర్ లైన్ పైన కట్టారు పైప్ లైన్ పగిలి గ్రామస్తులకు మంచినీటి సరఫరా కాక ఇబ్బంది పడుతున్నారు రోడ్డు తోవడం వల్ల ఇప్పటికి ముగ్గురు కాలు జారి పడటం జరిగింది రోడ్డు పనులు మొదలుపెట్టి దాదాపు నాలుగు నెలలు కావస్తుంది ఇప్పటికైనా కాంట్రాక్టు అధికారుల స్పదించి రోడ్డు మరమ్మత్తులు తొందరగా చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అట్లాగే గ్రామంలో ఉన్నటువంటి 281 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో ఇండ్లు లేని పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కుమ్మరి శంకర్, దండు రవి, బోల్లెదు సైదులు, శాఖ కార్యదర్శిలు దండు నాగరాజు, దండు శ్రీను, బొంగు లింగయ్య కత్తుల రవి, బొడ్డుపలి శంకరయ్య, సూర ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసంలో నీటి కొరత నివారణకు చర్యలు తీసుకోవాలి

## మాజీ కౌన్సిలర్ ఖాజా అజీమోద్దీన్



**భువనగిరి,మార్చ్ 9సామాజిక (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణం లో నీటి ఎద్దడిని,నివారించాలని 30వ వార్డు మాజీ మున్సిపల్ కౌన్సిలర్.ఖాజా అజీమోద్దీన్ డిమాండ్ చేశారు.భువనగిరి పట్టణంలోని మిషిన్ భగీరథ ద్వారావచ్చేనీళ్లు రాకపోవడం వల్ల భువనగిరి పట్టణం లోని వార్డులో ప్రజలందరికీ తీవ్ర ఇబ్బందులుకలుగుతు న్నయని ప్రభుత్వం పై మండి పడ్డారు.ప్రతిరోజు దిన చర్యలోభాగమైన నీళ్లు అందకపోవడంతో ఇంటి అవసరాలు,తీర్చుకోవడం ఇబ్బందికరంగా మారిందని. మూడు రోజులకోసారి నీళ్లు వస్తున్నాయని రంజాన్ మాసంలో నీటి కొరత చాలా ఉందని మైనార్టీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ నుండి ఎలాంటి నీటి సరఫరా చర్యలు తీలుకోవడం,లేదని వెంటనే మున్సిపల్ అధికారులు నీటీ కొరతను తీర్చాలని కోరారు. నీటి సరఫరా చేయడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలనీ డిమాండ్ చేసారు. లేనిపక్షం లో మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మేకల జంగారెడ్డి



**భూదాన్ పోచంపల్లి, మార్చి 9 (ప్రజాజ్యోతి)**మండలంలోని ఇంద్రియాల గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సరళ మైసమ్మ దేవాలయ ఆవరణలో నూతన అధ్యక్షుడిగా మేకల జంగారెడ్డి, ఉపాధ్యక్షుడిగా నోముల సైదుల్ రెడ్డి జనరల్ సెక్రెటరీగా మేకల భూపాల్ రెడ్డి జాయింట్ సెక్రటరీగా వంగేటి దామోదర్ రెడ్డి కోశాధికారిగా జిట్టా సత్యం రెడ్డి కార్యవర్గ సభ్యులుగా బద్దం భూపాల్ రెడ్డి వారాల సుధాకర్ రెడ్డి వంగేటి దయాకర్ రెడ్డి బద్దం కొండల్ రెడ్డి యలమ బాల్రెడ్డి యలమ సత్తిరెడ్డి ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నోముల మాధవరెడ్డి వారాల యాదిరెడ్డి వారాల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు



**మునగాలమార్చు9ప్రజా జ్యోతి):**–మునగాల మండలం రేపాల గ్రామంలో వెలసినస్త్రీయంభు లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సిరిపురం గ్రామం నుండి స్వామివారు రాకను మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి స్వామివారికి స్వాగతం పలికి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలుశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, స్వామివారి కృప వల్ల మండల ప్రజలందరూ సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని ఆయన స్వామివారిని కోరుకున్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలక నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు తక్కెళ్ళపాటి సాయి, కాంగ్రెస్ పార్టీ రేపాల గ్రామ శాఖ అధ్యక్షులు వరికుల రమేష్, దేవాలయ చైర్మన్ సారిక రామయ్య, మాజీ ఎంపీటీసీ మోహన్, బెజవాడ సీతారాములు, బెజవాడ రమేష్, మాజీ ప్రజా ప్రతినిధులు, మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జర్నలిజం.. తూటా లేని తుపాకి లాంటిది



**నాంపల్లి,మార్చి,09(ప్రజాజ్యోతి):** జర్నలిజంఇదేనిజమైన ఇజం...జర్నలిజం అంటే బ్రోకరిజం కాదు.. తూటా లేని తుపాకి లాంటిది. రక్తం చూడని కత్తి లాంటిది..నేలను చదును చేసే నాగలి వంటిది.జర్నలిస్ట్ అంటే కలం పట్టిన సైనికుడు, జర్నలిస్ట్ అంటే అక్షరాలను తూటాల్లా చేసుకుని, అవినీతి లొసుగులను బయటకులాగే వేటగాడు.. పొలంలో విత్తుని మొలకెత్తించడానికి రైతు తన శ్రమను ఎలా ధారపోస్తాడో, ఒక వార్తను సేకరించడానికి, విలేఖరి తన సర్వశక్తులూ ఉపయోగిస్తాడు..అతనిదిబ్రతుకుపోరాటం..ఇతనిదుంచిని బ్రతికించాలనే ఆరాటం..జర్నలిజం బ్రతుకు అక్షరాల వెంట పరిగెడుతుంది..ఉరుకుల పరుగుల జీవితంలో,తన చుట్టూ ఎన్ని సమస్యలు చుట్టిముట్టినా తట్టుకుని సమాజంలో ఉన్న సమస్యలకి పరిష్కారం చూపించాలనే తపనతో, కనిపించిన ప్రతి దాంట్లో జర్నో కోణాన్ని వెతుక్కుంటాడు.. అలా రోజూ కామన్ మ్యాన్ లా ఆలోచించి జర్నీ మొదలు పెడతాడు జర్నలిస్టు...ఆ గడియారం ముల్లు ఒకటి నుండి పన్నెండుదాకా తిరిగితే. జర్నలిస్టు లోకం చుట్టు తిరుగుతూ,24 గంటలు అదే ధ్యాసలో బ్రతికేస్తాడు. పేరుకు అతనికి 8 గంటలే డ్యూటీ అయినా...నిద్రపోనంత వరకు, బుర్ర మాత్రం సమాజం చుట్టే తిరుగుతూ ఉంటుంది.

# అఖిలభారత పద్మశాలి మహాసభకు తరలిన నేతలు



**హాలియా,మార్చి9(ప్రజాజ్యోతి):** హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 17వ అఖిలభారత పద్మశాలి మహాసభ కు స్థానికపద్మశాలి నేతలు ఆదివారం భారీగా తలి వెళ్లారు.ఎనిమిదవ తెలంగపాంత పద్మశాలి మహాసభలో పద్మశాలి నేతన్నల సమస్యలపై ప్రధాన ఎజెండా కార్యక్రమం నిర్వహించినట్లు నేతల పేర్కొన్నారు.ఈ మేరకు హాలియా నుండి ప్రత్యేక వాహనంలో పద్మశాలి సంఘం నేతలు తరలి వెళ్లారు.కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు మాజీ ఎంపిటిసిలు చెరుపల్లి ముత్యాలు, గడ్డం రమణయ్య సంఘం ప్రధాన కార్యదర్శిసూర్,గ్దెనాగరాజు, కొంగరిరమణయఅయిటిపాములంకర్,నామిని సుధాకర్,ఒద్,ఆనందం ఏడుకొండలు,శిరందాసురమేష్గుజ్జరినవీన్,గంజి కృష్ణయ్య, తిరుపతయ్య, రాపోలు వాసు పలువురు పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా గట్టు నిఖిల్ జన్మదిన వేడుకలు

**తుర్కపల్లి మండలం , మార్చి 09(ప్రజాజ్యోతి)**



మాదాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, పారిశ్రామికవేత్త గట్టు తేజస్వి నిఖిల్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. గ్రామస్తులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు? ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మండల నాయకులు, గ్రామస్తులు ,అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సర్వేల్ విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్పూర్వ విద్యార్థి ఎం జి రెడ్డి పేరున పంపిణీ



సంస్థాన్ నారాయణపురం,మార్చి 09, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేలు గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు పూర్వ విద్యార్థి మాదిరెడ్డి గణపతి రెడ్డి పేరున స్కాలర్షిప్లు అందజేశారు. 1989 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థి మాదిరెడ్డి మాధవరెడ్డి వర్జినియా, లౌడాన్ కౌంటీ, డలేస్ జిల్లా ప్రణాళిక కమిషనర్ గా పనిచేస్తున్నారు. అతను తన తండ్రి మాదిరెడ్డి గణపతి రెడ్డి ఆశయాలం మేరకు గత ఐదు సంవత్సరాలుగా విద్యార్థులకు మెరిట్ స్కాలర్షిప్ లను అందజేస్తున్నారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో మాధవరెడ్డి తల్లి సుమన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు మొదటి ర్యాంక్ నందకుమార్ కు 25000, రెండవ ర్యాంకు సాత్విక్ 15000, మూడవ ర్యాంకు ఆర్ శ్రీధర్ 10000 చొప్పున స్కాలర్షిప్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, పూర్వ విద్యార్థుల సంఘం కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు జి.వి.రమణారెడ్డి, సలహాదారు వివేక్, ట్రెజరర్ మల్లేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చాడ వెంకటరెడ్డి, పారిశ్రామికవేత్త సత్యనారాయణ, సభ్యులు రాజశేఖర్ రెడ్డి మల్లేశం ఎన్ మహేశ్వర్ పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎన్ పి ఎల్ టోర్నమెంట్- విజేతగా నిలిచిన విజేఆర్ జట్టు

చౌటుప్పల్, మార్చి 9 ( ప్రజా జ్యోతి ) దేవలమ్మ నాగారంలో నిర్వహించిన ఎన్ పి ఎల్ క్రికెట్ టోర్నమెంటు ఆదివారంతో ముగిసింది.ఈ టోర్నమెం టులో మొత్తం 8 జట్లు పాల్గొన్నాయి. ఫైనల్లో వి జే ఆర్, బి బి ఆర్ జట్లు తలపడగా, వి జే ఆర్ జట్టు విజేతగా నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ బూడిద లక్ష్మమ్మ కుమారుడు బూడిద దేవేందర్ రెడ్డి హాజరైనారు. విజేతగా నిలిచిన వి జే ఆర్ జట్టుకు రూ. 50 వేలు ,బృంగి ఆసుపత్రి అందించిన రూ. 25 వేల నగదు ను బి బి ఆర్ జట్టుకు బూడిద దేవేందర్ రెడ్డి,ఎన్‌పిఎల్‌నిర్వాహకులతోకలిసి అందించారు.అలాగే ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మెడల్స్, ప్రోత్సాహక బహుమతులు అందించారు.ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులు జాతీయస్థాయికి ఎదగాలన్నారు. చదవుతో పాటు



విద్యార్థులు క్రీడల్లో రాణించాలని సూచించారు.ఈకార్యక్రమంలో క్రీడాకారులు, యువకులు, ప్రేక్షకులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ టీచర్ల సమస్యల పరిష్కరించాలి

**-తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్**



హుజూర్ నగర్ మార్చి 09 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్రం లోని ప్రైవేట్ టీచర్స్ సమస్య లను పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గొట్టే నాగరాజు యాదవ్ అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ టౌన్ హాల్ లో జరిగిన ప్రైవేట్ టీచర్స్ సమావేశం లో ఆయన మాట్లాడారు రాష్ట్రం లో ప్రైవేట్ టీచర్ లకి ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ గతం లో రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్లకు ఆర్డీవోలకు, ఎమ్మార్వోలకు, కమిషనర్లకు మరియు మున్సిపాలిటీ చైర్మన్ లకు వైస్ చైర్మన్ లకు,వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని ప్రైవేట్ టీచర్ల సమస్య లను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి సమస్య ల పరిష్కారానికి మంత్రి ఉత్తమ్ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మరియు ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ , సభ్యులకు ఐడి కార్డు లు అందించారు.ఈ సమావేశం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొట్టే నాగమణి యాదవ్, జిల్లా అధ్యక్షులు మన్నెం నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్, జిల్లా నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి కృష్ణకుమారి, విజయ్ కుమార్, ప్రచార కార్యదర్శి కవిత, సహాయ కార్యదర్శులు నాగేంద్రబాబు, సునీత, వీరబాబు,కోటేశ్వరరావు,, సభ్యులు సరిత, కరుణ, పద్మావతి,నవీన్, వెంకటేశ్వర్లు, రాధిక, కోటేశ్వరి, షబానా, కృష్ణ,భవాని,ప్రశాంతి,హేమలత,శిరీష, నాగ వీర, దివ్య, రుకాసన, ఉమామహేశ్వరి, రమణ, శృతి, నాగలక్ష్మి, నవీన్ కుమార్. సోనియా, పుష్ప,వరలక్ష్మి,రాహుల్, వినోద, నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయానికి సీసీ కెమెరాలు అందజేత



భూదాన్ పోచంపల్లి, మార్చి09 (ప్రజాజ్యోతి)పట్టణ కేంద్రంలోని ప్రసిద్ధి దేవాలయం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయానికి తండ దీపక్ గౌడ్ ఆర్థిక సహకారంతో సీసీ కెమెరాలను చైర్మన్ అంకం వినోద్ కు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దేవాలయం రక్షణకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగ పరీక్షలను నిలిపివేయాలి

**-బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్**

భూదాన్ పోచంపల్లి, మార్చి 09 (ప్రజాజ్యోతి)ఎస్సి వర్గీకరణ బిల్లు చట్టబద్ధత రాకముందే ఉద్యోగ నియామకాలు చేపడితే ఎస్సీలోని మాదిగలు మాదిగ ఉపకులాలు నష్టపోయే పరిస్థితి ఉందని కావున కేంద్రం నుంచి ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత బిల్లు వచ్చినంకనే అన్ని ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టాలని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రూప్1 గ్రూప్2 గ్రూప్3 టీజీపీఎస్సీ ఫలితాలు 11000 డిఎస్సీ ఫలితాలు విడుదల చేసే అవకాశం ఉన్నందున వర్గీకరణ చట్టబద్ధత బిల్లు వచ్చినంకనే అన్ని ఉద్యోగం నియామకాలు చేపట్టాలని అలాగే ఉద్యోగాన్ని నియామకాలు ఫలితాలు వెల్లడింపు ఆపాలని డిమాండ్ చేస్తునం అన్నారు.

# పద్మశాలి మహాసభకు రాజపేట మండలం నుండి భారీగా తరలింపు




రాజాపేట,మార్చి9(ప్రజా జ్యోతి)రాజపేట మండలం నుండి హైదరాబాద్లో జరుగుతున్న పద్మశాలి మహాసభలకు ఆదివారం భారీగా తరలి వెళ్లారు. ఐదు ప్రత్యేక బస్సులలో వారు వెళ్లారు. అంతకుముందు గ్రామాలలో ప్రదర్శన నిర్వహించారు. పద్మశాలీల ఐక్యత, సమస్యల పరిష్కారం కోసం ఇలాంటి మహాసభలు దోహద పడతాయని బేగంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ భోగ హరినాథ్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆడేపు శ్రీశైలం, గాడిపల్లి శ్రావణ కుమార్,చెడిదిపు అంబబాయి, పద్మశాలి సోదరులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

# మృతుని కుటుంబానికి ఇరుగదిండ్ల వెంకటేష్ 50కిలోల బియ్యం సాయం



రాజాపేట, మార్చి 9 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలం దూది వెంకటా పురం గ్రామానికి చెందిన చీకట్ల వెంకటేష్ గౌడ్ మరణించగా ఆదివారం ఆ కుటుంబానికి ఇరగదిండ్ల వెంకటేష్ (ఏసు) తన మంతు సాయంగా 50బియ్యంఅందజేసి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు అభినందించారు..

# వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామీ చక్రస్నానం





**భూదాన్ పోచంపల్లి, మార్చి 09 (ప్రజాజ్యోతి)** మండలంలోని కనుముక్కుల గ్రామంలో శ్రీశ్రీశ్రీ పద్మావతి సమేతశ్రీవెంకటేశ్వర స్వామి 22వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రోజున శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామివారికి నిత్య హెూమం, పూర్ణహుతి, బలిహరణం, చక్రస్నానం వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాజీ జడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షులు పాక నరసింహ యాదవ్ అధ్యక్షులు కోట అంజిరెడ్డి ఆలయ ధర్మకర్తలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా భాషా పండితుల ఆత్మీయ సమ్మేళనం

## ప్రభుత్వం భాషా పండితుల సమస్యలను పరిష్కరించాలి



**కోదాడ టౌన్, మార్చి 9 (ప్రజాజ్యోతి):** రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ భాషా పండితుల ఆత్మీయ రజతోత్సవ సమావేశం సూర్యాపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కోదాడ పట్టణంలోని బాలుర హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు ఎండి అబ్దుల్లా పాల్గొని మాట్లాడారు. 2005/1 యాక్ట్ ను రద్దు చేయించి సీనియారిటీ వచ్చే విధంగా గా మరియు సర్వీస్ రూల్స్ ను మార్చి ఉపాధ్యాయులకు జూనియర్ లెక్చరర్లుగా డిప్యూటీ డిఈవోలుగా ప్రమోషన్లు వచ్చే విధంగా కృషి చేస్తామని అదేవిధంగా మిగిలిపోయిన భాషా పండితులకు అప్ గ్రేడ్ చేయించి పదోన్నతులు ఇప్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. దాదాపు రెండు దశాబ్దాల నుంచి ఎదురుచూస్తున్న తెలుగు, హిందీ, ఉర్దూ పీఈటీలకు 12,000 మందికి ప్రమోషన్లు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలుగు భాషాభివృద్ధికి చేస్తున్న కృషికి గాను ఈ సభలో ధన్యవాదాలు తెలియజేశారు. సూర్యాపేటజిల్లాఅధ్యక్షులు గుంటి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి నాగుల బిక్షపతి, లక్ష్మీనారాయణ, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బషీర్, సీతారామ శర్మ, పద్మావతి, ఫాతిమా, మోతిలాల్, రాములు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు రవీంద్ర, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి శ్రీనివాసరావు, కృష్ణవేణి, చిన్నప్ప, గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కామినేని సహకారంతో ఉచిత వైద్య శిబిరం

**చిట్యాల మార్చి 09(ప్రజా జ్యోతి)**చిట్యాల పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి అధ్యక్షులు బొడ్డు బాబురావు ఆధ్వర్యంలో కామినేని హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో దాదాపు 200 మందికి పైగా వైద్య సేవలు వినియోగించుకున్నారని ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# అందరి సహకారంతో శాంతి భద్రతల పర్యవేక్షణకు కృషి చేస్తా

## - రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన పి ఎన్ డి ప్రసాద్



**మిర్యాలగూడ, మార్చి 09,( ప్రజాజ్యోతి ):** అందరి సహకారంతో రూరల్ పరిధిలో శాంతిభద్రతల పర్యవేక్షణకు కృషి చేస్తానన్నారు ఆదివారం రూరల్ సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పసుపులేటి నాగ దుర్గాప్రసాద్. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన కె. వీర బాబు బదిలీపై వెళ్లగా, ఆయన స్థానంలో హైదరాబాద్ నగరంలోని మొగల్పురా స్టేషన్ ఎస్ హెచ్ఓ గా పనిచేస్తున్న పి ఎన్ డి ప్రసాద్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ కి సిబ్బంది మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ పరిధిలో ముఖ్యంగా ఇసుక,పిడిఎస్ బియ్యం, గంజాయి అక్రమ రవాణా పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేస్తామని, అణచివేస్తామని అన్నారు. తమ చుట్టుపక్కల జరిగే అక్రమాలపై ప్రజలు బాధ్యతగా సమాచారం అందించాలని కోరారు. శాంతి భద్రతల పర్యవేక్షణలో ప్రజలు కూడా తమ వంతు సహకారం అందజేయా లన్నారు. అన్యాయం జరిగిన వారు ఎలాంటి పైరవీలు లేకుండా నేరుగా తమను సంప్రదించాలని కోరారు. ఆయా ప్రాంతాలలో అపరిచిత వ్యక్తులు, అనుమానాస్ప దంగా కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాల ని కోరారు. ఆయన వెంట ఎస్సైలు కృష్ణయ్య, సిహెచ్ వెంకటేశ్వర్లు, ఏ. సైదులు, ఏఎస్ఐ ఉమాపతి, సిబ్బంది వున్నారు.

# కనకదుర్గ అమ్మవారి 22వ వార్షిక మహెూత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**చిట్యాల మార్చి 09(ప్రజా జ్యోతి)**చిట్యాల పట్టణంలో కనకదుర్గ అమ్మవారి దేవాలయ 22వ వార్షిక మహెూత్సవము ఈనెల 15వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నకరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆయన నివాసంలో వార్షిక మహెూత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించడం జరిగింది అనంతరం కమిటీ సభ్యులు ఉత్సవాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీచైర్మన్ మారగోని ఆంజనేయులు,డైరెక్టర్లు గంజి వెంకటేశం,వనమా నిఖిల్,రుద్రారం లింగయ్య, వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి కాంగ్రెస్ నాయకులు బొబ్బలి రాంరెడ్డి,కర్నాటి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# యువరైతు వినూత్న నిరసన

## చేతికొచ్చిన పంట నీరు లేక ఎండిపోవడంతో ద్విచక్ర వాహనం నడుపుతూ నిరసన తెలిపిన వైనం



**మునగాల మార్చి 9 (ప్రజా జ్యోతి):-**మునగాల మండలం నేరమర్రి గ్రామంలో ఎస్సారెస్పీ కింద వేసిన వరి పంట నీరు లేక పొట్ట దశకు వచ్చిన తర్వాత ఎండిపోవడంతో తన ద్విచక్ర వాహనాన్ని పొలంలో నడుపుతూ నిరసన తెలిన యువరైతు సుందరయ్య. ఏం చేయాలో తోచక పశువులకు వదిలేసిన వైనం. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్న రైతు . ఇప్పటికైనా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డిలు చొరవ తీసుకొని నీటిని విడుదల చేయాలని వేడుకున్నారు.

# ఆస్తానే గుల్జారె ఖ్వాజాయి ఉర్సు ఉత్సవాలను జయప్రదం చేయండి

**భువనగిరి,మార్చ్ 9(ప్రజాజ్యోతి)**



భువనగిరి,పట్టణం లోని స్పిన్నింగ్ మిల్ ఎదురుగ కరెంట్ సబ్ స్టేషన్ పక్కన ఉన్న.ఆస్తానే -ఏ గుల్ జారే ఖ్వాజాయి,దర్గా షరీఫ్ గంధం ఊరేగింపు,నేడు సాయంత్రం 7గంటలకు జంఖాన్ గూడ నుండి భక్తి శ్రద్ధలతో భక్తుల నడుమ,నాతే కలిమ పఠిస్తు,గంధం ఊరేగింపు ప్రారంభం అయి సమద్ చౌరస్తా హైదరాబాద్ చౌరస్తా నుండి,దర్గా వరకు చేరుకుంటుంది. అనంతరం దర్గా పై పూల చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించడం జరుగుతుంది కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేయాలనీ కోరారు.

# కళ్యాణం..కమనీయం..శ్రీ భూ సమేత తిరుమలనాథ స్వామి కళ్యాణం

**స్వామివారికి పట్టు వస్త్రాలు అందజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం,ఎంపీ చామల**

**దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది**

**ఐదు లక్షల రూ తో గుట్ట పైకి సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన**






**చిట్యాల మార్చి 09(ప్రజా జ్యోతి)**
చిట్యాల మండలము పెద్దకాపర్తి గ్రామంలో శ్రీ భూ సమేత తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం నాడు స్వామి వారి కళ్యాణం ఆచార్యుల అర్చకతత్వంతో భక్తుల గోవింద నామస్మరణ తో కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా జరిగింది. స్వామివారి బ్రహ్మోత్సవాలలో భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తో కలిసి నకరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొన్నారు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరము శ్రీ భూ సమేత తిరుమలనాథ స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలు అందజేసి మాట్లాడుతూ తిరుమలనాథ స్వామి అనుగ్రహంతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండేలా దేవుణ్ణి ఆశీస్సులు ఉండాలని తెలిపారు. అనంతరము ఐదు లక్షల రూపాయల వ్యయంతో గుట్ట పైకి వెళ్లడానికి సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. భక్తులు స్వామివారి కల్యాణం తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి తండోపతండాలుగా రావడంతో ఆలయ ప్రాంగణాలు భక్తుల తిరుమలనాథ స్వామి నామస్మరణతో మారుమోగాయి భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఎస్సై ధర్మ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఒర్సు రాజుకుమార్,మాజీ ఎంసి చైర్మన్ కాటం వెంకన్న,గుడిపాటి లక్ష్మీనరసింహ,మారగోని ఆంజనేయులు,బట్టు ఐలేష్, ముద్దసాని నీతా రమణారెడ్డి,తోట్సూరి సైదులు ఆలయ డైరెక్టర్లు ఏర్పుల యాదమ్మ నరసింహ,సాపిడి యాదగిరి, చలమల్ల మధుసూదన్ రెడ్డి,జెల్లా నరసింహ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ మార్కండేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో

## పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

**చండూరు మార్చి 9 (ప్రజా జ్యోతి):**
చండూరు మున్సిపాలిటీ పరిధిలో గల శ్రీ మార్కండేశ్వర శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల చివరి రోజు మార్చు 9 ఆదివారం కాగల మన మునుగోడు నియోజకవర్గం అయినా శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ మార్కండేయ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ మేరకు మునుగోడు నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో పాడిపంటలతో



ఐశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నట్లుగా ఆయన తెలిపారు వారి వెంట పట్టణ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలి

**గంజాయి డ్రగ్స్ జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దు**




**కోదాడ టౌన్ ,మార్చు 9 (ప్రజా జ్యోతి):**
గంజాయి డ్రగ్స్ పట్ల వినూత్నంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని సూర్యపేటకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు సామాజికవేత్త రాచకొండ ప్రభాకర్ తెలిపారు. ఆదివారం కోదాడ పట్టణంలో బాయ్స్ హై స్కూల్, మార్కెట్ పరిసరాలలో ప్రజలకు మైకులో మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్, మద్యం, గుట్కా, తంబాకు వంటి చెడు అలవాట్లతో ఎంతోమంది జీవితాలు నాశనం అవుతున్నాయని వారిని నమ్ముకున్న కుటుంబాలు రోడ్డు పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ మత్తు పదార్థాల బారిన పడకుండా ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఆదివారం పండుగ సెలవు దినాల్లో రద్దీగా ఉండే ప్రాంతాల్లో జిల్లావ్యాప్తంగా తనవంతు బాధ్యతగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

## రావిరాల బుచ్చయ్య మరణం


## సాహితీ రంగానికి తీరని లోటు

చిట్యాల మార్చి 09(ప్రజా జ్యోతి)




చిట్యాల మండలము వట్టిమర్తి గ్రామానికి చెందిన తొలితరం విప్లవ రచయితల సంఘం సభ్యులు రావిరాల బుచ్చయ్య శనివారం నాడు హైదరాబాదులో మరణించారు ఆయన మరణం సాహితీ రంగానికి తీరని లోటు అని పలువురు కవులు అన్నారు. 1977లోనే విముక్తి పథం లోనే గ్రంథం రాశారు1964 లో చిందు రామవ్వ అనే నవల రాశారు అనేక కథలు నాటకాలు రాసి టీవీ ఆర్టిస్ట్ నాటక కర్తగా సుప్రసిద్ధులు అని పలువురు గుర్తు చేసుకుని ఆయన మరణం తీరని లోటు అని పలువురు కవులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎద్దుల అంజిరెడ్డి,పెరుమాళ్ళ ఆనంద్, కూడాల గోవర్ధన్,డాక్టర్ సాగర్ల సత్తయ్య,డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య,దర్శనం అంజయ్య,మేరెడ్డి యాదగిరిరెడ్డి,నర్రా లవెందర్ రెడ్డి, బూరుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ నూతన గ్రామ శాఖ ఎన్నిక



**మునగాల మార్చి 9 (ప్రజా జ్యోతి):**





మునగాల మండలం నేలమర్రి గ్రామంలో అమరవీరుల స్మారక భవనంలో బచ్చలకూర రామ్ చరణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నూతన డివైఎఫ్ఐ గ్రామ శాఖను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివైఎఫ్ఐ మాజీ నాయకులు బట్టుపల్లి ఉపేందర్ హాజరయ్యారు. నేలమరి గ్రామ శాఖ నూతన అధ్యక్షులుగా బచ్చలకూర సురేందర్ ను, ప్రధాన కార్యదర్శిగా బచ్చలకూర రవిందర్ ను,ఉపాధ్యక్షులు బచ్చలకూర రామాంజనేయులు,బచ్చలకూర కిరణ్ లను, సహాయ కార్యదర్శిలుగా కొలికపంగు నాగేశ్వరరావు,జిల్లెపల్లి మధు లను, సోషల్ మీడియా ఇన్చార్జిగా బచ్చలకూర ప్రశాంత్ ను,కోశాధికారిగా గుడిపూడి నరేష్ ను మరియు కమిటీ సభ్యులుగా బచ్చలకూర సికిందర్,బచ్చలకూర ఉదయ్,బచ్చలికూర సుందరయ్య, కొలిక పంగు నవదీప్,పోకల మనిదీప్,బచ్చలకూర మనోజ్,కొత్తపెల్లి నరేష్,కొత్తపల్లి మనోజ్, నెమ్మాది తేజ, నెమ్మాది కార్తీక్, రాయి ప్రవీణ్,, బచ్చలకూర వీర బాబు బచ్చలకూర వెంకటేశ్వర్లు,బచ్చలికూర ఉపేందర్, బచ్చలకూర వెంకటేశం, బాష్పంగు వెంకన్ఎన్నుకున్నట్లు రాయి ప్రవీణ్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి బచ్చలకూర స్వరాజ్యం, బచ్చలకూర సుధాకర్, బచ్చలకూర చక్రి, మామిడి గోపయ్య, బచ్చలకూర రాంబాబు,రాయి నాగేశ్వరరావు, హాజరయ్యారు.

## వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన

**నాంపల్లి,మార్చి,09(ప్రజా జ్యోతి):**మండలంలోని మందాపురం



గ్రామ పర్వత శిఖరంపై ఆదివారం శ్రీ సీతారామచంద్రస్వామి ధ్వజస్తంభ పునః ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. పూజారుల వేద మంత్రోచ్చారణల నడుమ ప్రతిష్టాపన కార్యక్రమాలను ఆలయ ఉత్సవ కమిటీ దిగ్విజయంగా నిర్వహించింది. అంతకుముందు ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి భక్తిశ్రద్ధలతో భక్తులు నిర్వహించి,స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని వీక్షించి విజయవంతం చేశారు.

# కృష్ణ తండా కార్యదర్శి పై ఆరోపణలు

**-ఖండించిన ఎంపీడీవో జగదీష్ కుమార్...**

**పారిశుద్ధ్యం పనులలో కార్యదర్శి పనితనం మంచిగానే ఉంది గ్రామస్తులు**

**కార్యదర్శి పై కావాలనే నిరాధార ఆరోపణలు చేస్తున్నారు మాజీ ప్రజా ప్రతినిధులు**






**మఠంపల్లి మార్చి 9 ప్రజా జ్యోతిః**మఠంపల్లి మండలం కృష్ణ తండా గ్రామపంచాయతీ లో పారిశుద్ధ్యం మరియు పంచాయతీ విధుల నిర్లక్ష్యంపై గత పది రోజులుగా వివిధ ఆన్లైన్ పత్రికల యందు వచ్చిన వార్తలపై విచారణ గురించి మండల ఎంపీడీవో జగదీష్ కుమార్ గ్రామ పంచాయతీని సందర్శించి, గ్రామ ప్రజలను వివరాలు అడిగి తెలుసుకొని, క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జగదీష్ కుమార్ మాట్లాడుతూ విచారణ సందర్భంగా గ్రామానికి చెందిన వివిధ వ్యక్తులను,మాజీ ప్రజా ప్రతినిధులను విచారణ చేయడం జరిగింది. సంబంధిత పంచాయతీ కార్యదర్శి లక్ష్మి పార్వతి విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరించిన అంశాలు మరియు పారిశుద్ధ్యనికి సంబంధించి పత్రికలో వచ్చిన వార్తలు పూర్తి నిరాధారముగా ఈ విచారణలో తేలింది. ముఖ్యంగా గ్రామానికి సంబంధంలేని వేరే వేరే చోట్ల ఉన్న ఫోటోలను చూపించి వార్తలు రాయడం జరిగినది. అలాగే పంచాయతీ కార్యదర్శి ఈ గ్రామం తో పాటుగా ఇన్చార్జిగా రామచంద్రపురం గ్రామానికి వెళ్లి పారిశు ధ్యం, హరితహారం,నర్సరీలు, పన్నుల వసూలు ఇతర పనులు చేయడం జరుగుతున్నట్లు ఇట్టి విచారణలో కనుగొనడం జరిగింది. మాకు జర్నలిస్టులు అంటే ఎంతో గౌరవం ఉంది. ఎందుకంటే ప్రభుత్వానికి ప్రజలకు మధ్యన వారధిగా ఉంటూ ప్రభుత్వం నుంచి వచ్చే మంచి పనులను ప్రజలకు చేరువ చేయడంలో జర్నలిస్టుల పాత్ర అభినందనీయం. కానీ ఈ మధ్యకాలంలో ఎవరో ఒకళ్ళు డబ్బులు డిమాండ్ చేయడం, ఇవ్వకపోతే మీ మీద నెగిటివ్గా వార్తలు రాస్తామని బెదిరించడం అలవాటైపోయింది. ఇటువంటి చర్యని మేము పూర్తిగా ఖండిస్తున్నాము. మరొకసారి ఇటువంటి నిరాహార ఆరోపణలు రాసి మీరు ఇబ్బంది పాలు కాకూడదని, లేకపోతే నిరాధార ఆరోపణలు చేస్తే వారిపై తప్పకుండా ప్రభుత్వం తరఫున చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో సదరు నెగటివ్ వార్త రాసిన విలేకరిని హెచ్చరించడం జరిగింది.

**బానోతు రామారావు మాజీ సర్పంచ్ కృష్ణ తండాః**పంచాయతీ కార్యదర్శి ప్రతిరోజు గ్రామాన్ని సందర్శించి, పంచాయతీ సిబ్బందితో పారిశుద్ధ్య పనులు చేయించడం. నర్సరీ నిర్వహణల మరియు పన్నుల వసూలు తో పాటుగా ఇతర ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతున్నది. ఎవరి పట్ల అమర్యాదగా ప్రవర్తించడం ఇప్పటివరకు జరగలేదని విచారణ సందర్భంగా వాంగ్మూలం ఇచ్చారు.

**బానోతు శంకర్ యువ నాయకులు కృష్ణ తండాః**

పంచాయతీ కార్యదర్శి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ అన్ని ప్రభుత్వ కార్యక్రమాలతో పాటుగా పారిశుధ్యం సక్రమంగా నిర్వహించేలా గ్రామపంచాయతీ సిబ్బందితో పని చేయించడం జరుగుతున్నది. పత్రికలలో వచ్చిన వార్తలు అంతా నిరాధారమని అట్టి ప్రదేశాలు అసలు తమ గ్రామానికి చెందినవి కావనీ కావాలనే ఉద్దేశపూర్వకంగా పంచాయతీ కార్యదర్శి మీద ఇబ్బంది పెట్టేలా సదరు పత్రిక విలేకరి వ్యవహరించడం గతంలో కూడా జరిగినది అని శంకర్ వివరించారు.

**అజ్మీర గోపి కృష్ణ తండా గ్రామస్తులుః**

పంచాయతీ కార్యదర్శి విధులలో నిర్లక్ష్యంగా వివరించడం జరగలేదని, ఉద్దేశపూర్వకంగానే సదరు విలేకరి వార్తలు రాస్తూ పంచాయతీ కార్యదర్శిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని అజ్మీర గోపి వివరించారు.

**భూక్య బాలాజీ గ్రామస్తుడుః**

పంచాయతీ కార్యదర్శి విధుల పట్ల నిర్లక్ష్యం వహించడం ఎప్పుడు జరగలేదని ప్రతిరోజు గ్రామాన్ని సందర్శించడం అలాగే ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తున్నారు. అని ఈ సందర్భంగా భూక్య బాలాజీ ఎంపీడీవోకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ తండా గ్రామ పెద్దలు, ప్రజలు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



**తుంగతుర్తి, మార్చి 9, (ప్రజాజ్యోతి)**

సీఎం రిలీఫ్ ఫండ్ ఆరోగ్య సమయంలో నిరుపేద ప్రజలకు ఒక వరం లాంటిదని ఈ అవకాశాన్ని తెలంగాణ ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యపరంగా క్షేమంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పల రాంబాబు వెల్లడించారు. తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన కొండ పద్మ కు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ. 31,0000 వేల రూపాయలు చెక్కును ఆదివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆమెకు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆర్థికంగా వెనుకబడిన ప్రజలను దృష్టిలో పెట్టుకొని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సామాన్య ప్రజలకు నాణ్యతమైన వైద్య సేవలు అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ చేయూతనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు కొండరాజు, నారాయణదాసు వెంకన్న, సందు వంశీ, రంజిత్, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి పరీక్షలు




**నాంపల్లి,మార్చి,09(ప్రజాజ్యోతి):**మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగినటువంటి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో శంకర ఐ హాస్పిటల్ సౌజన్యంతో నిర్వహించిన కంట్రీ పరీక్షల వివరాలను వైద్యులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తిరవేందర్ రెడ్డి వెల్లడించారు. రిజిస్ట్రేషన్స్ 1028,ఆపరేషన్ 325, కళ్ళద్దాలు 261,సుమారు 65 మంది వివిధ అనారోగ్యంతో ఉండి సర్జరీకి ఎంపిక కాలేదు. వారికి వివిధ పరీక్షలు చేసిన అనంతరం ఆపరేషన్ చేయబడును. ఆదివారం 112 మందిని కంటి ఆపరేషన్ కు శంకర ఐ హాస్పిటల్ కు హైదరాబాద్ పంపించారు. మిగతా వారికి కూడా ప్రతి రెండురోజులకొకసారివిడతలవారీగా ఆపరేషన్ చేయించబడును. సుమారు 200 మంది ఎలాంటి కంటి సమస్య లేని వార్తె ఉన్నారు.

# ఆర్యవైశ్య జిల్లా మహిళా అధ్యక్షురాలుగా గరినే ఉమా



**కోదాడ టౌన్, మార్చి 9 ( ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలిగా పట్టణానికి చెందిన గరినే ఊమమహేశ్వరి ఏకగ్రీవంగా నియమితులైనట్లు పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పైడిమర్రి నారాయణరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయంగా, ఆర్యవైశ్యసామాజికపరంగా నియోజకవర్గంలో గుర్తింపు ఉన్న వైశ్యరత్న గరినే కోటేశ్వరరావు కోడలైన ఉమామహేశ్వరికి జిల్లా స్థాయి అవకాశం రావడం పట్ల పట్టణానికి చెందిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకం ఉంచి తనకు అప్పగించిన పదవికి పూర్తి న్యాయం చేస్తానని, మహాసభ కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా తెలియజేస్తూ జిల్లాలోని ఆర్యవైశ్య మహిళల ఐక్యతకు కృషి చేస్తానని ఉమామహేశ్వరి తెలిపారు ఆర్యవైశ్య మహిళలను రాజకీయంగా చైతన్య పరిచేందుకు తన వంతు కృషిచేసి సంఘ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఆమె ఎన్నికపై జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి రమేష్, గారినే శ్రీధర్ ,వంగవీటి శ్రీనివాసరావు, పబ్బిశెట్టి సతీష్, దివ్వెల రామారావు, గుడుగుంట్ల శ్రీనివాసరావు, తవిడిషెట్టి నాగేశ్వరరావు, ఓరుగంటి పాండు యాద సుధాకర్, వైశ్య యువజన సంఘ నాయకులు యిమ్మడి అనంత చక్రవర్తి, డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర, ఓరుగంటి నిఖిల్ ,బెలిదే భరత్, వంగవీటి శరత్చంద్ర, అవోప కార్యవర్గం, వాసవి క్లబ్స్ బాధ్యులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## మహాసభకు తరలి వెళ్లిన నాంపల్లి పద్మశాలి సంఘం నాయకులు



**నాంపల్లి,మార్చి,09(ప్రజా జ్యోతి):**

హైద్రాబాద్, నాంపల్లి ఎగ్జిబిషన్ లో తలపెట్టిన రాష్ట్ర పద్మశాలి మహాసభకు ఆదివారం నాంపల్లి మండలం నుంచి పద్మశాలి సంఘం నాయకులు అధిక సంఖ్యలో బయలు దేరాను. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు కోట రఘునందన్, ప్రధాన కార్యదర్శి సంఘం గణేష్, జిల్లా కార్యదర్శి గుర్రం శ్రీరాములు సంగెం పరందాములు, ఉపాధ్యక్షుడు గుర్రం గణేష్ బరతయ్య, విజయ్, గంజి సంజీవ, మల్లేష్, కిట్టు, బిక్షమయ్య, లక్ష్మణ్, రుద్ర వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

**కంటి పరీక్షలకు తండోపతండాలుగా తరలివచ్చిన జనం**

**నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు చేయిస్తాం**

**అవసరమైన ప్రతి మనిషికి కంటి ఆపరేషన్లు చేయిస్తాం**

**మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**




**నాంపల్లి,మార్చి,09(ప్రజా జ్యోతి)**
మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. మండలంలోని వివిధ గ్రామాల నుండి కంటి వైద్య పరీక్షలు చేయించుకోవడానికి తండోపతండాలుగా తరలివచ్చారు.కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి, ఫీనిక్స్ ఫౌండేషన్ సౌజన్యంతో నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే మునుగోడు మండలం, చండూరు మున్సిపాలిటీ ప్రజలకు వైద్య శిబిరాలు నిర్వహించగా ఆదివారం నాంపల్లి మండలం లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. కంటి పరీక్షలు చేయించుకుంటున్న వారిని కండ్ల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే డాక్టర్లను వివరణ అడిగి డ్రాప్స్, కళ్ళజోడు లేదా ఆపరేషన్ చేయాలని వివరాలు తెలుసుకున్నారు. అవసరమైన ప్రతి మనిషికి కంటి పరీక్షలు చేయిస్తామన్నారు. ఆపరేషన్ చేయించుకునే వారికి ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు ప్రత్యేక వాహనం ద్వారా హైదరాబాద్ లో కంటి ఆపరేషన్ కై హాస్పిటల్ తీసుకెళ్లారు. ఉచిత కంటి వైద్య శిబిరంపై గత వారం రోజులుగా నాంపల్లి మండల కాంగ్రెస్ నాయకులు గ్రామస్థాయి నాయకులు ప్రచారం నిర్వహించడంతో...అనుకున్న దానికంటే ఎక్కువగా కంటి వైద్య పరీక్ష లు నిర్వహించు కోవడానికి క్యూలైన్లలో ప్రజలు బారులు తీరారు. ప్రజలకు భోజన సదుపాయం కల్పించారు.ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో పాలుపంచుకుంటున్న యూత్ కాంగ్రెస్ నాయకులకు, స్థానిక కాంగ్రెస్ నాయకులకు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు..

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**తుంగతుర్తి, మార్చి 9, (ప్రజాజ్యోతి)**
ఏరా ఎలాగున్నావ్... ఎన్నాళ్ళు అయిందో మిమ్మల్ని చూసి ఏం చేస్తున్నావ్... ఇంట్లో అందరూ బాగున్నారా..? అంటూ ఒకప్పుడు బాల్య స్నేహితులు 25 సంవత్సరాల అనంతరం కలుసుకున్నారు.తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటు తీపి గుర్తులు.. మధుర జ్ఞాపకాలు... తమ చిన్ననాటి స్మృతులను తలుచుకుంటూ ఆనందోత్సవాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.తుంగతుర్తి మండల కేంద్రంలో ఆదివారం విశ్రాంతి ఉద్యోగుల సంఘ భవనంలో శ్రీ విద్యా భారతి పాఠశాలలో చదివిన 1998-1999 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో ఒక్కసారిగా స్నేహితులు కలుసు కోవడంతో కరచాలన లో కౌగిలింత లతో నెమరు వేసుకుంటూ మనస్ఫూర్తిగా నవ్వుకున్నారు.ఎన్నో భావోద్వేగాల మధ్య తమకు దొరికిన ఆనాటి మధుర క్షణాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఏదో తెలియని ఆనందం వింత అనుభూతుల మధ్య వారంతా కలిసి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. జీవిత పోరాటంలో పాఠశాల విడిచిన అనంతరం తాము ఈ ఉన్నత స్థితికి కారణం ఉపాధ్యాయులు బోధించిన బోధనలతో పాటు వారి సూచనలు పాటించడం వల్ల తాము ఈ స్థితికి చేరుకున్నామని తెలిపారు. 25 సంవత్సరాలు తర్వాత మిత్ర బృందం ఒక దగ్గరకు చేరుకొని తమ వయసు హెూదాలను మరిచి ఆనాడు చేసిన చిలిపి పనులను నెమరేసుకుంటూ గురువుల దండనలను వారి ఆప్యాయతను గుర్తుచేసు కొని ఉత్సాహంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులు పొందారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము ఉన్నత స్థితికి ఎదుగుడానికి ఉపాధ్యాయులు అందించిన చదువు క్రమశిక్షణ అని తెలిపారు ఉపాధ్యాయులు మాట్లాడుతూ... పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రేమ ఆప్యాయత క్రమశిక్షణ చదువు పట్ల శ్రద్ధ పట్టుదల ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ఆనాటి పాఠశాల కరస్పాండెంట్ సిహెచ్ కృష్ణయ్య,ప్రధానోపాధ్యాయులు ఎండి నసీరుద్దీన్, తాళ్ల పెల్లి సోమన్న,కోట వెంకట గోపాల్, బ్రహ్మచారి, గుండగాని రాములు గౌడ్, తుమ్మ బాబు,పాలకుర్తి ఎల్లయ్య,చిత్తలూరి రవీందర్,సుదగాని మల్లేష్, పూర్వ విద్యార్థులు పొదిల సాయి బాబా ఆలకుంట్ల గోపి,బండారు వినయ్,గుండాల సైదులు, బొంకూరు శ్రీనివాస్,పరశురాములు, జి శ్రీనివాస్, ప్రవీణ్, సుమన్,సంధ్య రేఖ,సంధ్యారాణి,సకినాల భవాని, తల్లాడ రాజు, రజిత,జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గాదరి



**తుంగతుర్తి, మార్చి 9,(ప్రజా జ్యోతి)**
తుంగతుర్తి మాజీ శాసనసభ్యుడు డా. గాదరి కిషోర్ కుమార్ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహా వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీ సూర్యపేట జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ కుమార్తె వెన్నెల-ప్రవీణ్ ల వివాహ వేడుక ఆదివారం ఘనంగా జరిగింది.ఈ వేడుకకు మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్, జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు దంపతుల తో పాటు బీఆర్ఎస్ నాయకులు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.

## ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

**చింతపల్లి మర్చి 09 (ప్రజాజ్యోతి)**



చింతపల్లి మండలం గడియాగౌరారంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2005-06 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఆరు నుండి పదో తరగతి వరకు చదువుకున్న విద్యార్థులు 19 ఏళ్ళ తర్వాత ఒకేచోట కలుసుకొని ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భావొద్వేగానికి గురయ్యారు.నాటి గురువులు నేర్పిన చదువుతో పాటు క్రమశిక్షణ వల్లన నేడు ఒక్కొక్కరు ఒక్కోస్థాయిలో ఉన్నామని తెలిపారు.ఈ సందర్భంగా చదువు నేర్పిన గురువులకు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి,ఉపాధ్యాయులు యాదయ్య, రవికుమార్,మండల విద్యధికారి, పూర్వవిద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడేవి ఆటపాటలు

**యాన్యువల్ డే ఘనంగా నిర్వహించిన ఆదిత్య స్కూల్**

**కోదాడ టౌన్, మార్చి 9 (ప్రజా జ్యోతి):**



కోదాడ పట్టణంలో ఉన్న ఆదిత్య స్కూల్ యాన్యువల్ డే సందర్భంగా.. ఆదివారం స్థానిక కోదాడ పట్టణంలో ఉన్న హుజూర్ నగర్ రోడ్డు లో ఉన్న శ్రీ రస్తు ఫంక్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు. యాన్యువల్ డే కార్యక్రమంలో చిన్న పిల్లల ఆట పాటలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతీథులుగా డాక్టర్ గౌరీ నాథ్, డాక్టర్ నిర్మల, కౌన్సిలర్ సుశీల రాజు, మరియు ఈనాడు పుల్లయ్య , గంధం బంగారు బాబు హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. చిన్నపిల్లల మానసిక ఉల్లసానికి ఎంతగానో ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అనేది ఎంతగానో హర్షించదగ్గ విషయం అని ఈ సందర్భంగా ఆదిత్య స్కూల్ యాజమాన్యాన్ని మరియు టీచర్స్ ను అభినందించారు. విద్యార్థులకు చదువుతోపాటు ఆటపాటలు కూడా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ కొండపల్లి హైందవి, గూడూరు అంజలి, మహబూబా, శ్వేత, వనిత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.